

అరెస్ట్ చేస్తే జైల్లో కూర్చుని కథలు రాసుకుంటా: రాంగోపాల్ వర్మ


# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక | అవినీతిపై నిఘా | RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: | వెల - 6 | సంపుటి : 13 - సంచిక 193 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | శుక్రవారం 29- 11 - 2024 | పేజీలు : 8




## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం

**గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం**

**పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం**

**పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్**

గురుకుల పాఠశాలల వసతి గృహాల్లో తరచుగా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటుచేసుకుంటుండటంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు.

విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు.



## ప్రధాని మోదీని చంపేస్తామంటూ ముంబై పోలీసులకు ఫోన్ కాల్




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముంబై పోలీసులకు ఫోన్ చేసి హెచ్చరించారు. దీంతో అలర్టయిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఓ మహిళ (34) ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముంబై పోలీస్ కంట్రోల్ రూంకు ఓ మహిళ ఫోన్ చేసి ప్రధాని మోదీని చంపేందుకు ప్లాన్ సిద్ధం చేశామని తెలిపింది. ఇప్పటికే ఆయుధం కూడా రెడీ చేశామని చెప్పింది. ఈ ఫోన్ కాల్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు మహిళను పట్టుకున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## ఢిల్లీలో భారీ పేలుడు కలకలం

**ప్రశాంత్ విహార్‌లోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలోని ఓ స్వీట్ షాప్‌లో ఘటన**

**ఈరోజు ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు**

**ఘటనాస్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసుల వెల్లడి** 2లో




## రాజ్యసభకు మెగా బ్రదర్ నాగబాబు!

**మోపిదేవి, బీదా మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో మూడు స్థానాలు ఖాళీ**

**వచ్చే నెల 20న ఎన్నికలు.. అదే రోజు ఫలితం**

**ఒక స్థానంలో నాగబాబు ఫిక్స్ అయినట్టు సమాచారం**

**రాజ్యసభ బరిలో వైసీపీ లేనట్టే**

2లో







## హేమంత్ సోరెన్ అనే నేను

**ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్**

**కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు**

### 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్

ఝార్కండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార?ండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు.




## కర్మక్రియల్లో చంద్రబాబు

**ఈ నెల 16న కన్నుమూసిన రామ్మూర్తినాయుడు**

**నారావారిపల్లెలో ఈరోజు కర్మక్రియలు**

**కర్మక్రియలను నిర్వహించిన నారా రోహిత్**

నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబు, నారా లోకేశ్, కుటుంబసభ్యులు, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్ కర్మక్రియలను నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన రామ్మూర్తినాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన... హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుకు గురయ్యారు. దీంతో, ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు.

### తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి: ఆనం రామనారాయణరెడ్డి

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.



## ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం

**వయనాడ్ ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ ఘన విజయం**

**ప్రియాంకతో ప్రమాణస్వీకారం చేయించిన స్పీకర్ ఓం బిర్లా**

**ఓనం చీరను ధరించి, రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం**

కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెంటుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 4.10 లక్షల భారీ మెజార్టీతో ఆమె జయకేతనం ఎగురవేశారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పడ్డాయి. నాందేడ్ ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారాల కార్యక్రమం ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నం 12 వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్యసభ కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

## మూగబోయిన గొంతులు ఇప్పుడు బయటకు వస్తున్నాయి

**వైసీపీ నేతలు ఎన్నో దారుణాలకు పాల్పడ్డారన్న డోలా**

**తప్పు చేసిన వారిని క్షమించే ప్రసక్తే లేదని వ్యాఖ్య**

**విద్యుత్ ఒప్పందాల్లో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపణ**



## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం: కేటీఆర్‌కు సీతక్క సవాల్



**అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనన్న సీతక్క**

**ఆందోళన జరుగుతున్న చోటుకే వెళ్లి అనుమతులు ఎవరిచ్చారో అడుగుదామన్న మంత్రి**

**హాస్టల్లో జరుగుతున్న వరుస ఘటనలపై కుట్ర దాగి ఉందన్న మంత్రి**

## జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం... రూ.50 వేల జరిమానా

**సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేస్తున్నారంటూ పిల్**

**రాజకీయ దురుద్దేశంతో పిల్ వేశారని ఏపీ హైకోర్టు సీరియస్**

**ఖరీదైన ఫోన్లు వాడే వారి తరఫున పిల్ వేయడమేమిటని ప్రశ్న**

**ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశం విస్మరించారని ఆగ్రహం**

జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనకు రూ.50 వేల జరిమానాను విధించింది. వైసీపీ హయాంలో ఆయన అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్

2లో




## రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

**రాష్ట్రం తిరోగమనంలో వెళుతోందన్న జగన్**

**ఎక్కడ చూసినా పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని విమర్శ**

**వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందన్న జగన్**



## కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



# ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నలుగురికి సీఎంఆర్ఎఫ్ కింద చెక్కులను పంపిణీ చేసి భరోసా కల్పించి మరోసారి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు





నారావారి పల్లె చీఫ్ బ్యూరో నవంబర్ 28: పల్లె వెలుగు న్యూస్ అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించి తానున్నానని భరోసా కల్పించి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి మానవత్వం చాటుకున్నారు.గురువారం రాత్రి నారావారి పల్లె ముఖ్యమంత్రి స్వగృహం నందు ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న నలుగురికి సిఎం గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేశారు. వారి వివరాలు వరుసగాజే. కుసుమ కుమారి వారి కుమార్తె జట్టి మానస 13 సంవత్సరాలు వాయిల్పాడు మండలానికి చెందిన అంకుర హాస్పిటల్ నందు ఊపిరితిత్తుల వ్యాధితో చికిత్స పొందుతున్న వీడియో ముఖ్యమంత్రి గారికి వారు పంపడంతో చలించిపోయిన సిఎం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. చంద్రగిరి మండలం చెందిన శేషాపురం వాసి పొదిలి శారద కుమారుడు హర్షవర్ధన్ బాబు 19 సం.లు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి ఆర్థికంగా భరోసా కల్పిస్తూ సీఎం మూడు లక్షల చెక్కును సీఎంఆర్ఎఫ్ కిందఅందజేశారు.. ఆర్ నాగరాజు, తిరుపతి గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని తన తల్లి కిడ్నీ సమస్యతో బాధపడుతోందని ఆర్థిక సహాయం కోరిన నేపథ్యంలో వారికి రెండు లక్షల రూపాయల చెక్కును సీఎంఆర్ఎఫ్ కింద ముఖ్యమంత్రి అందజేశారుటీ. కృష్ణయ్య చిన్న రామాపురం చంద్రగిరి మండలం వాసి తన మెడ భాగంలో గడ్డలు ఉన్నాయని ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని కోరగా 1.5 లక్షల రూపాయల చెక్కును సిఎం గారు సీఎంఆర్ఎఫ్ నిధుల కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, స్థానిక చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే



తిరుపతి, చీఫ్ బ్యూరో నవంబర్28 పల్లె వెలుగు న్యూస్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా తిరుపతి నందు జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖామాత్యులు ఎస్. సవిత బడుగు, బలహీన వర్గాలకు జ్యోతిరావు పూలే చేసిన శ్లాఘనీయంన్నారు

మహిళల అక్షరాస్యతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే మహాత్మా జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం ఆదర్శనీయం

కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ బీసీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నామని

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బీసీలకు అత్యంత ప్రాధాన్యతినిస్తూ వారి అభ్యున్నతికి పెద్దపీట వేసిందన్నారు అసంపూర్తిగా ఉన్న 70 శాతం నుండి 80 శాతం పనులు పూర్తయిన బీసీ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టళ్లను ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు త్వరలో పూర్తి చేయనున్నామని 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీల సంక్షేమానికి 39 వేల కోట్లను కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు

బీసీలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ వారికి స్వయం ఉపాధి కల్పించడానికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా



తయారు చేయడానికి పలు చర్యలు చేపడుతున్నాం కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసిన తొలి సంతకాలలో మెగా డీఎస్సీ మేరకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బడుగు బలహీనవర్గాల నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు రాష్ట్రంలో ప్రారంభించామన్నారు. త్వరలో ఆన్లైన్ ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు

# ఆత్మకూరు పురపాలక సంఘానికి ఇన్నర్ రింగ్ రోడ్డు అభివృద్ధికి నిధులు కేటాయింపు..

**రూ " 1. కోటి 39 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులు పట్టణాభివృద్ధి...**

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా...**

**10 అంశాలతో సాధారణ కౌన్సిల్ సమావేశంలో అజెండా...**

**10 అంశాలు కౌన్సిల్లో తీర్మాన ఆమోదం..**

**పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...**

**శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి...**

ఆత్మకూరు నవంబర్ 28పల్లె వెలుగు న్యూస్

ఆత్మకూరు పురపాలక సంఘ అభివృద్ధికి శ్రీశైలంనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో రూ, 1 కోటి 39 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇన్నర్ రింగ్ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో చేపడుతున్నామని

ఆత్మకూరు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం.ఎ. రషీద్ లు తెలిపారు.గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతనంలో జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 10 అంశాలు కౌన్సిలర్ల ముందు అజెండా ప్రవేశపెట్టిగ అందులో 10 అంశాలను కౌన్సిల్ తీర్మానం ఆమోదం తెలిపింది అని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎం ఎ రషీద్ లు మాట్లాడుతూ కేజీ రోడ్డు నుంచి తిక్కయ్య స్వామి దర్గా మసీదు వరకు,రూ" 1. కోటి,20 లక్షలతో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఆ పనులకు కావాల్సిన నిధులను మొదటి విడతలో కౌన్సిల్ తీర్మానంలో ఆమోదం తెలపడం జరిగిందన్నారు ముఖ్యంగా పట్టణ ప్రజలకు డ్రైనేజీ కాలువలు అంతర్గత సి.సి రోడ్లు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా కృషి చేస్తామని సూచించారు చేతి పంపులు బోర్లు కొత్తగా వేసుకునేందుకు రూ"19 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఓవర్ హెడ్ ట్యాంకులకు నిచ్చెన మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు రూ" 2, లక్షలు



చేపట్టే పనులకు ఆమోదించారు పట్టణంలోని కొండ గార్డెన్ సమీపంలో మున్సిపాలిటీ స్థలంలో మహిళలకు పురుషులకు వాకింగ్ వెళ్లే వారికి జిమ్ పరికరాలను 6,లక్షల 50 వేల తో కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారుఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మేనేజర్ ఆర్ ఐ నాగబ్రహ్మం టిపిఓ రామకృష్ణ ఏఈ షాహిద్ భాష ఇన్వర్మెంటు ఏ ఈ ఓబులేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్ వార్డు కౌన్సిలర్లు సుగుణమ్మ పాణ్యం పార్వతి లక్ష్మమ్మ కైరున్ బి గౌస్ లాజం యూనిస్ మారుబోతుల విజయ్ రంగస్వామి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రం అభివృద్ధికి ప్రసాదం స్కీమ్




**అభివృద్ధి గురించి చెప్పం... చేసి చూపిస్తాం**

**మహానంది పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దంపతులు పూజలు**

మహానంది నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్

ప్రసాదం స్కీమ్ ద్వారా మహానంది క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,శైలజ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి,వేదపండితులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ఈవో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ,శాంతారామ్ భట్,హనుమంతు శర్మ,ఆంజనేయ శర్మలు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ

అభివృద్ధి గురించి చెప్పం చేసి చూపిస్తాం అని అన్నారు.మహానంది ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.గతంలో ఆలయం చుట్టూ ఉన్న పార్కు పనులు అర్థాంతరంగా మిగిలిపోవడంతో చుట్టూ ఉన్న ఇనుప గ్రిల్స్ తుప్పు పట్టిపోతున్నాయని,రంగులు వేసి వాటిని సంరక్షించాలని ఈవోకు సూచించారు.ఎమ్మెల్యే వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి,మహానంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి,నరాల మౌళీశ్వర రెడ్డి మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున,శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ మెంబర్ రవిస్వామి,టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యసభకు మెగా బ్రదర్ నాగబాబు!

జనసేన నేత, మెగా బ్రదర్ నాగబాబు త్వరలోనే రాజ్యసభకు వెళ్లబోతున్నారా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు, ఆర్. కృష్ణయ్య వేర్వేరు కారణాలతో రాజీనామా చేయడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. వచ్చే నెలలో ఎన్నికలు జరగనుండగా, జనసేన నుంచి నాగబాబును పెద్దల సభకు పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో ఉండగానే ఈ విషయంపై క్లారిటీ వచ్చినట్టు తెలిసింది.

వచ్చే నెల మూడో తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా 10న ముగుస్తుంది. 13 వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో కూటమి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మెజార్టీ ఉండడంతో ఎన్నికలు జరగనున్న మూడు రాజ్యసభ స్థానాలూ కూటమికి దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

ఒక్క అభ్యర్థి రాజ్యసభకు ఎన్నిక కావాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. వైసీపీకి ప్రస్తుతం ఉన్నది 11 మందే. ఈ నేపథ్యంలో వైసీపీ ఈ ఎన్నికల బరిలో నిలిచే అవకాశం దాదాపు లేనట్టే.

## రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడం లేదని అన్నారు. వైసీపీ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని... ప్రతి ఇంటికి మంచి చేశామని తెలిపారు. కూటమి పాలనలో ఆ ప్రగతి వెనక్కి వెళుతోందని చెప్పారు. రాష్ట్రం తిరోగమనంలో ఉందని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో ఎక్కడ చూసినా పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. లిక్కర్, ఇసుక స్కామ్ లు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మంచి చేయాలని ప్రతి అడుగు వేశామని చెప్పారు. వివక్ష లేకుండా ప్రతి పథకాన్ని ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేశామని తెలిపారు.

రాష్ట్రానికి ఉన్న ఆదాయం కాకుండా... ఇంకా అదనపు ఆదాయం వచ్చేలా చేయడాన్ని సంపద సృష్టి అంటారని జగన్ చెప్పారు. వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందని తెలిపారు. మూడు పోర్టుల నిర్మాణం వేగంగా జరిగిందని చెప్పారు. ఆ పోర్టుల నిర్మాణం పూర్తి కావచ్చిందని... వీటి వల్ల ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

## ఢిల్లీలో భారీ పేలుడు కలకలం

దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ ఉదయం భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలోని ఓ స్వీట్ షాప్‌లో ఈ ఘటన జరిగింది. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది.

దాంతో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తెచ్చాయి. ఇక రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, పేలుడు ధాటికి భారీ శబ్దం కారణంగా చుట్టుపక్కల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం... రూ.50 వేల జరిమానా

చేస్తున్నారంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీరియస్ అయింది.

ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ దురుద్దేశంతోనే ఈ పిటిషన్ వేశారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ రూ.50 వేల జరిమానాను విధించింది. నెల రోజుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీలో రూ.50 వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని దివ్యాంగుల సంరక్షణ కోసం వినియోగించాలని తెలిపింది.

ఈ పిటిషన్ ద్వారా ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విస్మరించారని వ్యాఖ్యానించింది. అసలు తమ హక్కులు తెలియకుండా సోషల్ మీడియాలో పోస్టులు ఎలా పెడతారని ప్రశ్నించింది. సోషల్ మీడియా పోస్టులు పెట్టేవారు ఖరీదైన ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు వాడుతున్నారని పేర్కొంది. ఇలాంటి వారి తరఫున పిల్ వేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించింది.

సమాజంలో తమ బాధను చెప్పుకోలేని వారి కోసం వేయాల్సిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రాజకీయ దురుద్దేశంతో వేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా వల్గర్ లాంగ్వేజ్ వాడుతున్నారని హైకోర్టు వెల్లడించింది. సోషల్ మీడియాను ఇష్టానుసారం వినియోగించుకుంటే న్యాయపరంగా అది నేరమేనని స్పష్టం చేసింది. కిరాయి మూకలుగా పని చేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిని శిక్షించాల్సిందేనని తేల్చి చెప్పింది.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం:

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు.

## తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి: ఆనం రామనారాయణరెడ్డి

**భక్తులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నామన్న ఆనం**

**వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని వ్యాఖ్య**

**మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక**

గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు.

గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు.

## హేమంత్ సోరెన్ అనే నేను

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

## నేడు యర్రగుంట్ల గ్రామంలో ఆధార్ క్యాంపు

శిరివెళ్ళ:(యర్రగుంట్ల) పల్లె వెలుగు న్యూస్ మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో నేడు 29వ తేదీ నా సచివాలయంబి2 ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు ఈవో ఆర్ డి తెలిపారు. నేడు గ్రామ సచివాలయం బి2 ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ తప్పులను సరిచేసుకొని, నూతనంగా ఆధార్ నమోదు చేసుకోవాలని వారు ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి.



వెలుగోడు నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్రంలోని బీసీలందరి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని వేంపేట సర్కిల్లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే బాలికల విద్య కోసం, సమ సమాజ స్థాపన కోసము, అంటరానితనం నిర్మూలన కోసము కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వము బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు కృషి చేస్తున్నదని , బీసీలకు 33 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలలో కల్పించుటకు కృషి చేస్తున్నదని కొనియాడారు. వారు మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని , జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గ కేంద్రంలో బీసీ భవన్ లను ఏర్పాటు చేయాలని, ప్రైవేటు రంగంలో కూడా బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు,టిడిపి నాయకులు అంకన్న, నాగన్న , భాస్కర్ గౌడ్, రాందాసు , రాజ లింగయ్య యాదవ్ , గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మాలల సింహగర్జన సభను జయప్రదం చేయండి
## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



ఆళ్లగడ్డ నియోజకవర్గం పల్లె వెలుగు న్యూస్ డిసెంబర్ 1-2024 హైదరాబాదు జింకనా గ్రౌండ్ లో జగబోతున్న మాలల సింహ గర్జన సభకు లక్షలదిగా కదిలి రావాలంటూ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం %=ఒదీ% గెస్ట్ హౌస్ లో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు దశిమి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు

ఈ సమావేశంలో దశిమి ప్రసాద్, సాత్రి రాజు,నెగల జానీ,ఎద్దుల దానియేలు,డాక్టర్ "వేస్లీ, జాజ్జరీ మరియాదాస్, కొగిలా ప్రసాద్, గాలిపోతుల వెంకటేశ్వర్లు, %ం౨% వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నంద్యాల జిల్లా నాయకులు,


**బెల్లం రాజకుమార్, న్యాయవాది కడియం సాంబశివుడు, లు మాట్లాడు తు**

మాలమహానాడు గ్రూపుల వివాదాలు వదిలి డిసెంబర్ 1-2024 హైదరాబాదు జింకనా గ్రౌండ్ లో జరుగు మాలల సింహ గర్జన సభకు ఆళ్లగడ్డనియోజకవర్గం నుండి వేలాదిగా కదిలి రావాలని నీకోసం చేస్తున్నాఈ పోరాటం లో నీవే లేకపోతే ఎట్లా అందుకే కదం తొక్కి నిద్ర పోతున్న, లిమాలజాతినిమేల్కొపే బాధ్యత మాలమహానాడు నాయకులపై నా ఉందన్నారు ఈ కార్యక్రమం లో అల్లూరి బాబు, బందెల చెన్నయ్య, తలరీ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ కు మందు లేదు నివారణ
## ఒక్కటే మార్గం.... రాముడు.




జూపాడుబంగ్లా నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని హెల్త్ సూపర్వైజర్ రాముడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లో హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాముడు మాట్లాడుతూ ఈ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. వ్యాధి సోకిన వారిని దూరంగా ఉంచరాదన్నారు. ఈ వ్యాధి కేవలం అపరిచిత స్త్రీలతో పాల్గొనడం వల్లే వ్యాధి వ్యాపిస్తుందన్నారు. పురుషులు కండోమ్ లు వాడాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారితో కరచాలనం చేసిన వ్యాధి వ్యాపించదన్నారు. కూర్చుని భోజనం చేసిన వ్యాధి రాదన్నారు ఇవి అన్ని అపోహలు అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ చెంచన్న, సూపర్వైజర్ విజయలక్ష్మి ,ఏఎన్ఎం రజియా ,సులోచన పి ఈ లు జమీల ,శ్యామల తదితరులు పాల్గొన్నారు.






## నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల బ్యూరో. నవంబర్ 28. పల్లె వెలుగు న్యూస్ నంద్యాల స్థానిక స్టేట్ బ్యాంక్ కాలనీ త్యాగరాజు నగర్ నందు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు జరిగిన నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఉడుమాల్పురం మల్లుగాల సుబ్బరాయుడు , టిడిపి 17వ వార్డు ఇంచార్జ్ రామ మద్దయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని నాయి బ్రాహ్మణులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని వారి కావాల్సిన సహాయ సహకారాలు అన్ని అందిస్తానని హామీ ఇచ్చారు అలాగే వారి దేవస్థానం ఖు రోడ్డు ను ఏర్పాటు చేస్తానని , వారికి కావాల్సిన కమ్యూనిటీ హాలను ఏర్పాటు చేస్తామని అలాగే వారి అభివృద్ధికి కావలసిన ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు బహుకరించడం జరిగింది . అలాగే నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో గుంతనాల సర్పంచ్ నాగలక్ష్మమ్మ , వెంకటేశ్వర్లు , చిన్న రామ పుల్లయ్య , సుబ్బరాయుడు , విజయభాస్కర్ , శేఖర్ , శ్రీనివాసులు , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి.



## ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ బుగ్గన.

బేతంచెర్ల నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణం లోని వైసీపీ కార్యాలయం నందు గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే134 వ వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు ఖాజాహుసేన్, బుగ్గన చంద్రా రెడ్డి, ముర్తుజావలి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మరియు వైసీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ,భారత ప్రథమ సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, ఉద్యమకారుడు, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలేఅని అన్నారు.ఆయన భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద ప్రజల హక్కుల కోసం పోరాడాడుఅని అన్నారు.మహారాష్ట్రలో 1827 ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జన్మించాడు. పూల వ్యాపారం చేయడం వల్ల, వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది. ప్రాథమిక విద్యాభ్యాసించాడు.మధ్యలోనే ఆర్థిక ఇబ్బందుల వల్ల పూలే చదువు మానేసి, తండ్రికి చేదోడుగా ఉండేవాడు. పూలే పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజు నిద్రకు ఉప క్రమించే ముందు లాంతరు వెలుగులో చదువుకునేవాడు. పూలే చదువుపై ఉన్న ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి పక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు పూలే తండ్రిని ఒప్పించి, ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారని,ఎంతో కష్ట నష్టలకు ఓర్చుకొని,అక్షరమే ఆయుధంగా చేసుకొని, తన



భార్యను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్ది, అనేక పాఠ శాలలు నెలకొల్పి, అణగారిన వార్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు, మొట్ట మొదటి సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని,ఆయన జీవితం మన అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్.లక్ష్మి రెడ్డి,ఇబ్రహీం,కుంచా తిరుమలేష్ రెడ్డి,పిట్టల జాకీర్, ఖాజా,తిమ్మయ్య మరియు వైసీపీనాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతీరావు పూలే జీవితాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోవాలి





### -ఎమ్మెల్సీ ఇసాక్ బాషా

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ ):భారత దేశంలో అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకు, మహిళోద్ధరణకు కృషిచేసిన గొప్ప సామాజిక వేత్త మహాత్మా జ్యోతరావుపూలే జీవితాన్ని అందరు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపునిచ్చారు. గురువారం మహాత్మా జ్యోతీరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల పద్మావతినగర్ ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి నాయకుడు కల్లూరు రామలింగారెడ్డి,కౌన్సిలర్లు పురందర్కుమార్,కలాం బాషా, ఆరిఫ్నాయక్, మేస చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, వైసీపీ నాయకులు అనీల్అమృతరాజ్, కాల్వనాగరాజు, మునయ్య, పార్థుడు, టీవీ రమణ, సోమశేఖర్రెడ్డి, జాకీర్ హుసేన్, చింత శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, కైప గోపాల్ రెడ్డి, దండే సుధాకర్, బాషా, కమ్మరిరాముడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ సామాజిక వేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన మహాత్మాజ్యోతీరావుపూలే తన జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భారత దేశంలో అంటరానితనం రూపుమాపేందుకు అనేక కృషి చేశారని, ఎన్నో అవమానాలను, దాడులను ఎదుర్కొన్నారని వారి త్యాగాలు, పోరాటాల ఫలితాలను నేడు నిమ్నవర్గాలు, అనగారిణ వర్గాలు, బడుగు, బలహీనవర్గాలకు ఎంతో మేలు జరిగాయన్నారు. మహాత్మాజ్యోతీరావు పూలే అడుగు జాడల్లో నడిచిన ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా అనేక పోరాటాలను చేశారని, మహిళాభివృద్ధికి కృ షిచేశారన్నారు. అనగారిణ వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులైన మహాత్మాజ్యోతీరావు త్యాగాలను మరువరాదని, వారి జీవితాలను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## పేదింటి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎన్ని కష్టాలైనా భరిస్తాం


## నిరంతరంగా సేవలను కొనసాగిస్తాం
## -నాగిని రవిసింగారెడ్డి





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ పేదింటి మహిళలు శిల్పా కుటుంబంపైన4 చేపడుతున్న సేవాకార్యక్రమాలపై నమ్మకాన్ని ఉంచారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గత 14 సంవత్సరాలుగా నిరంతరాయంగా శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ను నిర్వహిస్తున్నామని, తమకు ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా పేదింటి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తామని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయం ఆవరణంలో 200 మంది మహిళలకు 21 లక్షల61వేల విలువగల చెక్కులను బ్యాంక్ చైర్పర్సన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ మాట్లాడుతూ... గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ను నిరంతరాయంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పేదింటి మహిళల ఆర్థిక చేయూతకు తాము ఎన్ని కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు ముందుకు పోతున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు క్రమం తప్పకుండా చెల్లించాలని, తోటి మహిళలకు సహకారం అందించాలని కోరారు. గెలిచినా ఓడినా శిల్పాకుటుంబం ఎప్పుడు ప్రజల ముందు ఉంటూ సేవలను అందిచడం జరుగుతుందని తెలిపారు. అందరు బాగుండాలని, అందులో ప్రతి ఒక్కరు ఉండాలని ఆకాంక్షించారు. భవిషత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పాసేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ ఏ.పి. ఆంధ్ర కళాదర్శిని బుక్ లో కోటేష్ చిత్రాలు




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** విజయవాడకు చెందిన ప్రముఖ చిత్రకారులు, ఆర్ట్ ఆఫ్ ఏపి ఆంధ్రకళాదర్శిని ఎడిటర్ కళాసాగర్ , తెలుగు సంస్కృతి కళావైభవాన్ని తెలుగు కళాకారులకు గుర్తింపు తేవాలని తపనతో ఎంతో నైపుణం గల కళాకారులను ఎన్నుకొని వారి గురించి వారి చేసిన కళాఖండాలు గురించి పుస్తకం లో చేర్చి తెలుగువారి ప్రతిభను లోకానికి తెలియజేయాలని ఆయన కోరిక ఎంతో శ్రమపడి దాదాపు రెండు సంవత్సరాలు పైగా అన్వేషణ చేసి ప్రతిభ గల 368 కళాకారులను ఎన్నుకొని పుస్తక రూపంలో అందరికీ తెలియజేసారు . ఈ పుస్తకంలో ఆనాటి ప్రసిద్ద చిత్రకారులు దామెర్ల రామరావు, పద్మశ్రీ బాపు, వడ్డాది పాపయ్య, అడవి బాపిరాజు , పబ్లిసిటి డిజైనర్స్ గంగాధర్ , ఈశ్వర్ , తంజావూరుశ్రీపతి ఇలా ఆనాటి చిత్రకారులందరి వి ఈ పుస్తకంలో వారి బొమ్మలు చూడావచ్చు . అలాగే ఇప్పుడున్న ప్రసిద్ధ చిత్రకారులు మాహిక చిత్రాలు, వాళ్ల గురించి ఆర్టికల్స్ చూడవచ్చు. ఇందులో

చింతలపల్లి కోటేశ్ కూడా ఎన్నుకొన్నారు.చింతలపల్లి కోటేశ్ కు పేజి ఇచ్చి వారు వేసిన రెమూడు ఊహ చిత్రాలకు ప్రచురించి ఆర్టికల్ వ్రాస్తారు. చింతలపల్లి కోటేశ్ వేసిన చిత్రాలను ప్రచురించారు. ఆంధ్ర కళాదర్శిని" బుక్ లో చింతలపల్లి కోటేశ్ చిత్రలలో 1. మాతృప్రేమ, 2. మత్సకన్య, కె. ఎన్టీఆర్ నటవిశ్వరూపం

చిత్రాలకు స్థానం ఇచ్చిన కళాసాగర్ కి హృదయ పూర్వరమై న కృతజ్ఞతలు చింతలపల్లి కోటేశ్ తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కర విజయవాడ లో నవెంబరు 10న జరిగింది. మరల డిసెంబర్ 8న హైదరాబాద్ లోని జెఎన్ టియు ఫైన్ ఆర్ట్ కాలేజి లో పుస్తక పరిచయ సభకు ఏర్పాటు చేశారు.

## మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి

### -పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**కర్నూలు బ్యూరో. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** మహాత్మా జ్యోతిబా పూలే మహిళలకు మార్గ దర్శకులు అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు పట్టణం నందలి స్థానిక పూలే సర్కిల్ లో మహాత్మా జ్యోతిబా పూలే 134 వ వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం లో అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పట్నం రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పూలే సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడానికి వచ్చిన కలెక్టరు ను మహిళా ఐక్య వేదిక అధ్యక్షులు పట్నం రాజేశ్వరి కలిసి విగ్రహ ఏర్పాటులో జరిగిన లోపాలను సరిచేసి తిరిగి జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, సర్కిల్ డిజైన్ ను మార్చాలని జిల్లా కలెక్టరు రంజిత్ భాష ని అడగడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టరు మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి పూలే సర్కిల్ డిజైన్ ను మార్చే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నక్కలమిట్ట శ్రీనివాసులు, శేషఫణి, నంది విజయలక్ష్మి , కొమ్ముపాలెం శ్రీనివాసులు, రాంబాబు, పాలెం రాధ, హుస్సేన్ బీ, దేవీబాయి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం

## సంఘ మండలాల సమావేశాలు

### డిసెంబర్ ఒకటో తారీఖున

### సంఘ మండలాల సమావేశాలు.



**సిరివెళ్ల పల్లె వెలుగు న్యూస్** సిరివెళ్ల ప్రఖండలోని మహానంది కండలో 7 ఉప మండలాలు ఉన్నాయి. ప్రతి సంఘ మండలాల్లో డిసెంబరు ఒకటో తారీకున హిందూ సమ్మేళనాలు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు మరికొన్ని సంఘ మండలాల్లో అదే మాదిరిగా సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు జనవరి 5వ తారీఖున విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం కార్యక్రమం గురించి ప్రఖండలోని ఏడు ఉప మండలాల్లో సమావేశాలు కలవని విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఉప మండలాల కేంద్రంగా జరిగే హిందూ సమ్మేలాల్లో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోవిందపల్లిలోని రామాలయం నందు ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ అధ్యక్షులు నడిపి సుబ్బారెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, ప్రఖండ సహకారదర్శి నాగమల్లేశ్వర రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, భజన భాస్కర్ రెడ్డి, విహెచ్పి రామకృష్ణారెడ్డి సిరివెళ్ల మండల కన్వీనర్, అమర్నాథ్ రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్రం అభివృద్ధి

### -మాస్టర్ ప్లాన్ కు అవసరమయ్యే నివేదికలు ఇవ్వండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28పల్లె వెలుగు న్యూస్** ):తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడి జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం మహా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ, పర్యాటక, ఆర్ అండ్ బీ మంత్రుల కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలని దేవాదాయ, అటవీ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు సంవత్సరాలలో శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల క్షేత్ర తరహాలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందుపరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల నిషేధిత భూములు సంబంధిత వివరాలతో నివేదికలు అందజేయాలని డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుండి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను అందజేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి గతంలో మంత్రుల కమిటీ సూచించిన అంశాలు, తయారు చేసిన నివేదికలను కూడా అందచేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5 కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ సంబంధించిన పనులు కూడా మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే



### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** ..అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బిర్లా గేట్ కూడలి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు అణగారిన వర్గాలఅభ్యున్నతికి,సామాజిక అంతరాలను తొలగించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి, 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యనుప్రోత్సహించారన్నారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి సత్య శోధక్ సమాజాన్ని పూలే స్థాపించారన్నారు.. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావ్ పూలే మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు.. అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకుని, వారి ఆశయాలను అనుసరించి ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బిసి సంఘం అధ్యక్షుడు నక్కల మిట్ట శ్రీనివాసులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రప్రథమంగా పదవ తరగతి విద్యార్థుల బోధనకు వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు








### జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో........**రాష్ట్రంలోనే ప్రప్రథమంగా వర్చువల్ క్లాస్ రూం ద్వారా జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు బోధనా తరగతులు ప్రారంభం కానున్నాయి..

గురువారం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు..ఈ సందర్భంగా అబ్దుల్ కలాం పాఠశాల, ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాల ల విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్చువల్ విధానం ద్వారా పాఠశాలలలోని 10 వ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించబోతున్నామన్నారు. అధునాతన సాంకేతిక పరికరాలతో జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఒక స్టూడియోను ఏర్పాటు చేశామని తెలిపారు..జిల్లాలోని 352 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బోధన అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు..ఇప్పటికే 119 పాఠశాలలకు బోధన అందించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు..త్వరలో అన్ని పాఠశాలలకు కనెక్ట్ అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన 42 మంది అనుభవజ్ఞులైన టీచర్లు వర్చువల్ విధానం ద్వారా బోధన అందించేందుకు ముందుకు వచ్చారని కలెక్టర్ తెలిపారు..విద్యార్థులు టీచర్లతో ఇంటరాక్ట్ అయ్యే సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.. స్టూడియో ద్వారా పాఠశాలలకు ప్రత్యక్ష ప్రసారం చేసేటప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా పిల్లలకు స్పష్టంగా కనిపించేలా ఇంటర్నెట్ కనెక్షన్ వేగాన్ని పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

డిసెంబర్ 7 వ తేదీన మెగా పేరెంట్స్ మీటింగ్ ను పండుగలా జరపాలి: జిల్లా కలెక్టర్

జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ డిసెంబర్ 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఒక పండుగలా జరపాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. విద్యార్థుల ప్రగతి తెలుసుకోడానికి ఈ కార్యక్రమం ద్వారా వీలు కలుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. డిసెంబర్ 7వ తారీఖున జరగబోయే మెగా పేరెంట్స్ డే కు సంబంధించిన పాటలను రికార్డ్ చేస్తున్న రికార్డు రూమును కలెక్టర్ సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్, ఇతర విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా సజావుగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టండి


### జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్



**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా పటిష్ఠంగా సజావుగా విధంగా చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు..గురువారం విజయవాడ కార్యాలయం నుండి సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ అంశం పై జిల్లా కలెక్టర్ లతో జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు...

ఈ సందర్భంగా స్పెషల్ సిఎస్ సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లకు దిశా నిర్దేశం చేశారు... సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ పై డివిజన్ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలని, సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని స్పెషల్ సిఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు..

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి డిసెంబర్ 5వ తేదిన నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 8వ తేదిన ప్రాదేశిక నియోజకవర్గం (%వతీతీఱశీతీఱఒశ్రీ ఙశీఅర్ఱబవఅఎఎ%), వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు ఎన్నికలు ఉంటాయని, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు 11వ తేదిన ఎన్నికలు, ప్రాజెక్ట్స్ కమిటీలకు 14వ తేదిన ఎన్నికలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.. ఎన్నికల నిర్వహణకు అధికారుల నియామకం పూర్తి చేశామన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు..




వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డిఈ లు తదితరులు పాల్గొన్నారు..

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన





## విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** ):మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా నంద్యాల స్థానిక పద్మావతి నగర్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్... టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తన పాలనలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

**బీసీలను అణగదొక్కిన జగన్**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కారని మంత్రి ఎన్ఎండి ఫరూక్ మండిపడ్డారు. ఒకవైపు బీసీ సబ్ ప్లాన్ నిధులు పట్టించడమే కాకుండా మరో వైపు బీసీ బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన 70 నుంచి 80 శాతం భవనాలను కూడా పూర్తిగా నిలిపేశారన్నారు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను సైతం చెల్లించలేదన్నారు. జగన్ కు ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ భవనాల నిర్మాణాలు పూర్తిచేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి ఫరూక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయాభివృద్ధి కోసమే సేంద్రియ ఎరువులు





## అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

## వినూత్న ఆగ్రోటెక్ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28పల్లె వెలుగు న్యూస్** ):అన్నదాతలు నష్టపోకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి లక్ష్యమని మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, డిజిఎం రాజేష్ బాబు లు తెలిపారు. నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.బి వారి ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎరువులు, సేంద్రియ వ్యవసాయంపైఅవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు రేయి, పగలు శ్రమించి అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టి పంటల దిగుబడులు రావాలని కోరుకుంటారన్నారు. కానీ రసాయన ఎరువుల ద్వారా అనుకున్న స్థాయిలో అధిక దిగుబడులు సాధించడం కష్టమన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమిలో భూసారం పెరిగి పంటలు అధిగ దిగుబడులు వస్తాయన్నారు. తద్వారా రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపాలతో శోభాయన మానంగా వెలుగొందిన సాయిబాబా మందిరం.



**బేతంచెర్ల నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టన శివారులో (బేతంచెర్ల నుండి కర్నూలు రహదారిలో) ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కార్తీక మాసం చివరి గురువారం నాడు ఆలయ అర్చకులు శ్రీ కాంత్ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీ సాయి బాబా వారికి ,శ్రీ మహాలక్ష్మి అమ్మ వారికి మరియు దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళలు కదలివచ్చి దేవాలయం ప్రాంగణ మంతయూ కార్తీక దీపాలను వెలిగించారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలె వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ నందు గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్పించారు.

"భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలె"134వ "వర్ధంతి" కార్యక్రమమును ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ సూచన మేరకు,ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు లిరాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే .నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే దంపతులు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారు.. ఆధునిక విద్య ద్వారానే బానిసత్వం నుండి విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గులాం గిరి అనే గ్రంథాన్ని రాసి బడుగు బలహీన వర్గాలకు అంకితం చేశాడు సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె పేరు జీవితమంతా మహిళల కోసం త్యాగం చేసిన శిరోమణి. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాటం వల్ల ఈరోజు బీసీలు రిజర్వేషన్లు పొందుతున్నారు భారతదేశంలో 60 శాతం ఉన్న బీసీలకు కులగనన బీసీలకు ఎమ్మెల్యేలు ఎంపీలు రిజర్వేషన్లపై పోరాటం చేయాలని బీసీలకు 60 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఓ కొట్టు వాసు , మైనార్టీ నాయకులు నూర్ భాష తదితర నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆయన అందరికీ ఆదర్శం

## 82 నెలలుగా అవ్వకు అండగా మానవత్వం చాటుకున్న డాక్టర్ గంగన్న

## ప్రతి నెల 1000 రూపాయలు సమకూరుస్తున్న గ్రంథాలయ అధ్యాపకులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** బంధాలు అనుబంధాలకు రక్త సంబంధాలకు విలువ కట్టె సమాజంలో ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకుంటే ఏ ఆదరణకు నోచుకోని నిరాశ్రయులకు వృద్ధులకు లోటుండదని పలువురు సమాజ సేవకుడు, ఆళ్లగడ్డ డిగ్రీ కళాశాల లైబ్రరీ అధ్యాపకులు, డాక్టర్ గంగన్న చేస్తున్న సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్న సంఘటన ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రంలో సంతరించుకుంది.ఈయన వృత్తి ఆళ్లగడ్డ డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధ్యాపకులు.

స్థానిక అళ్ళగడ్డ మండలంలోని ఓబులం పల్లె గ్రామ కాపురాస్తురాలిన షేక్ హుస్సేన్ బి 40 సంవత్సరాల క్రితం భర్తను మరియు బిడ్డను పోగొట్టుకొని నిలువ నీడ లేక తనకంటూ ఏ ఉపాధి అవకాశాలు లేక పూట కూడా గడవని స్థితిలో ఉన్నటువంటి ఆమెకు ఆళ్లగడ్డ పట్టణంలోని గ్రంథాలయ అధ్యాపకులు,వైస్ ప్రిన్సిపల్ గారైనటువంటి డా : గంగన్న మరో సారి మానవతా దృక్పథం చాటుకున్నారు నేను నా కుటుంబం నా డబ్బు అని అనుకునే ఈ సమాజంలో జీవితం మీద ఆశలు వదులుకున్నటువంటి షైక్ హుస్సేన్ బి కి నిర్విరామంగాఅందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నినాదంతో గత 82 నెలలుగా తన సొంత డబ్బును ఇచ్చిన మాటను నెరవేర్చుకోవాలని సంకల్పంతో ప్రతి నెల 1000 రూపాయలు ఇవ్వడమే కాక నిత్యవసర వస్తువులు కూడా తనకు సమకూరుస్తూ తనకు పెద్ద దిక్కుగా ఉన్నటువంటి గంగన్న కుటుంబాన్నిఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే ఆయనను పలువురు ఆదర్శంగా తీసుకొని నిరాశరీలకు అండగా నిలవాలన్నారు

## బాల్య వివాహాలను అరికట్టాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** :బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆళ్లగడ్డ రూరల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి పిలుపునిచ్చారు. గురువారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణంలో సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలోఅంగన్వాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వలన ఎన్నో అనార్థాలకు దారితీస్తుందన్నారు. బాల్య వివాహాలు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.బాలికలకు విద్యా,భద్రత, తదితర వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి తోపాటు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** నంద్యాలలోని పద్మావతి నగర్ లోని జోహార్ మహాత్మా జ్యోతి రావు పూలే జోహార్ అంటూ ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ నివాళు లర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 18 27 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సంతార జిల్లాలో వారు జన్మించారని అన్నారు నవభారత నిర్మాణానికి నాది పలికినాడు అని అన్నారు.సామాజిక విప్లవ పోరాటవీధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి కోసం నిరంతరం పరితపించిన మహనీయుడని తెలిపారు మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో కుల నిర్మలనకుల వివక్షతపై రాజులేని పోరాటం చేసినాడని అన్నారు సామాజిక విప్లవ పోరాట వీరుడు అని అన్నారు .19వ శతాబ్దంలో భారత దేశంలో ఉన్న సామాజిక అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప పోరాట వీరుడు అని అన్నారు ఏ అక్షరానికి అతడు వర్గాలను దూరం చేసిన కుల మహనాదులపై తిరుగుబాటు చేసి అట్టడుగు వర్గాలకు అక్షరాలు నేర్పించారని అన్నారు .మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు జననం చేత ఆనాడే మహాత్మా అని బిరుదు పొంది నిజమైన మహాత్ముడయాడని అన్నారు ఆయన సిద్ధాంతాలు నేటి సమాజానికి చాలా అవసరము ఆయన జీవితం నేటి సమాజానికి ఆదరణంగా ఉందన్నారు 18 90 నవంబర్ 28న మహాత్మా జ్యోతిరావు పూలే మరణించారని అన్నారు.నేటి సమాజం మహాత్మ జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవాల్సిన చాలా ఉందని అన్నారు .

# గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం





## రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మల్లకాటిపల్లెలో "గుంతల రహిత రోడ్ల" కార్యక్రమంలో భాగంగా రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభించారు

**వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహితరాష్ట్రంగాతీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు %ఢ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఒంటిమిట్ట మండలం మల్లకా టిపల్లెలో పాట్‌హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల)లో బాగంగా ఆర్ అండ్ బి అధికారులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రోడ్ల మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు.అనంతరం రూ 4.9 లక్షలతో మల్లకాటి పల్లి నుండి బెస్తవారిపల్లి వరకు 11 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారుల మరమ్మతుల పనులను ప్యాచ్ వర్క్ పనుల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు %ఢ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాటా్లడుతూ....

2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలమయంగా మారడంతో, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర రహదారుల మరమ్మత్తుల పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ 860 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.అలాగే రోడ్లు మరియు భవనాల, పరిశ్రమల,పర్యాటక శాఖలను మరియు వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేశారని వాటిని గాడిలో పెడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు అందరూ నష్టపోయారన్నారు. పి పి.పి మోడల్ లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే భారత్ మాల కార్యక్రమంలో భాగంగా రూ 28 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా మొత్తంగా దాదాపుగా రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. మొదటగా వృద్ధాప్య పెన్షన్లను 4000 కి పెంచి ఒకటో తేదీన ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను దీపావళి నుంచి మొదటి విడతగా మంజూరు చేయడం జరిగిందన్నారు. దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ అందివ్వడం జరుగుతుందన్నారు.జిల్లాలో మొదటి దశలో 110 పనులకు గాను జిల్లాకు 15.97 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 657.635 కిలోమీటర్లు మేర రహదారుల్లో గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు ఇప్పటివరకు 15 శాతం పనులు పూర్తి అయ్యాయని డిసెంబర్ చివరినాటికి పనులన్నీ పూర్తవు తాయని ఆయన తెలిపారు. రెండో దశలో 169 పనులకు గాను రూ 22.08 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ఇందులో 830.47 కిలోమీటర్ల మేర రహదారులకు ఏర్పడిన గుంతలనుపూరు స్తున్నామ న్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని వీటిని వచ్చే సంక్రాంతి లోపల పూర్తి చేసి గుంతల రహిత రాష్ట్రంగా మారుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడప ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వర రెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ మాధవి,ఆర్డీవో ఇన్చార్జి వేంక టపతి, డీ.ఈ శేక్షావల్లి , ఏ.ఈ గంగి రెడ్డి, తహసీల్దార్ రమ ఇమ్మ,ఒంటిమిట్ట మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, సిద్ద వటం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్యఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన యస్.జి.యఫ్ అండర్- 19 ఫెన్సింగ్ క్రీడలు.






## ఆంధ్రప్రదేశ్ జట్టును జాతీయ స్థాయిలో విజేతగా నిలపాలి: నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.

**నంద్యాల ప్రతినిధి నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్**
గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్ 19 బాల బాలికల రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడలు నేటితో విజయవంతంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ యం.యన్.వి రాజు,ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్,కర్నూలు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి హర్ష వర్ధన్, నంద్యాల జిల్లా ఉర్దూ డి.ఐ హసముద్దీన్ హజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంపికైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ అండర్- 19 ఫెన్సింగ్ క్రీడాకారులు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో వచ్చే నెల 17 నుండి 21 వరకు జరిగేటటువంటి జాతీయ స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి క్రీడల విజయవంతం కావడంలో నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాద్యాయుల పాత్ర చాలా కీలకం అని కొనియాడారు. అనంతరం అతిథులు ఇప్పి , షాబర్,ఫాయిల్ విభాగాల్లో టీమ్ ఈవెంట్లలో, వ్యక్తిగత ఈవెంట్లలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల విజయవంతానికి సహకరించిన, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారికి, జిల్లా విద్యాశాఖ వారికి, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వారికి, మున్సిపాలిటీ వారికి, పోలీసు శాఖ వారికి , ఆరోగ్య సిబ్బందికి,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి,వ్యాయామ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ని , డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి రాష్ట్ర ఫెన్సింగ్ అబ్జర్వర్ ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఫెన్సింగ్ కోచ్ లను నిర్వహక కమిటీ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ అబ్జర్వర్ భవాని, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి, కవి సాహితీవేత్త శివరామిరెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, దండే నాగరాజు ,టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్, లక్ష్మణ్,చిరంజీవి,కార్తీక్, ప్రతాప్ , సంగీత్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు క్రిష్ణయ్య, సోలమన్, రాజశేఖర్, ఓబులేసు,సురేష్ నాయుడు ,రాజేష్ ,భరత్ రెడ్డి, చంద్రావతమ్మ, కవిత, రేణుక, శశికళ, భారతి, రాణెమ్మ, శివమ్మ ,భూషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే:-ప్రజా సంఘాల నాయకులు

**పాములపాడు నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్**
మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాల నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు బీసీల జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు, జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఆర్. గోపాల్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, బీసీ సంఘం యువజన నాయకుడు రాయపాటి. మురళీమోహన్, జాతీయ మలమానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ లింగాల.స్వాములు, తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ





భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన మహారాష్ట్ర రాష్ట్రంలోని, పూణేలో 1827 ఏప్రిల్ 11న అట్టడుగు వర్గంలో జన్మించే నాటికి మనువాద ధర్మం నాలుగు పాదాల నడుస్తోందని, కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న అస్పృశ్యులలాగే సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదని, ముఖ్యంగా బాలికలు పాఠశాలలకు వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారని, అటువంటి పరిస్థితులను మార్చాలని పూలే నడుంబిగించారన్నారు. మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించడానికి నాటి మనువాద సమాజం జీర్ణించుకోలేకపోయింది పూలే తండ్రికి ఊళ్లోని వారందరూ ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో సొంత తండ్రి అప్పటికే పెళ్లయిన పూలేను ఇంటి నుంచి వెళ్లగొట్టాడన్నారు. స్త్రీల విద్యను ముందు తన ఇంటి నుంచి ప్రారంభించారాన్నారు. పూలే నిరక్షరాస్తురాలైన తన భార్య సావిత్రిబాయికి తానే చదువు నేర్పి ఆమెను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. మతం ద్వారా తాము ఎంత మోసానికి గురవుతున్నారో బడుగు వర్గాలకు తెలియ చెప్పడానికి తృతీయ రత్న వంటి నాటకాలు పెక్కు కవితలు రాశారన్నారు. ఆయన రాసిన గులాం గిరి వంటి గ్రంథాలు సమకాలీన సమాజపు పోకడలకు అద్దం పట్టాయనీ, ఎందరికో దిశా నిర్దేశం చేశాయన్నారు. వితంతువులకు అనాధ మహిళలకు, అనాధ బాలలకు, శిశువులకు శరణాలయాలు స్థాపించారన్నారు. పూలే దంపతులు బడుగు, బలహీనవర్గాల విజ్ఞాన వికాసాల కోసం సత్యశోధక్ సమాజ్ వంటి సంస్థలు స్థాపించారన్నారు. కార్మిక ఉద్యమ పితామహుడైన లోకండే ఆయనకు ప్రధాన అనుచరుడు అన్నారు. కార్మికులకే కాక, కర్షకుల ఉన్నతికి కూడా ఎన్నో రచనలు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వ దృష్టిని వారి సమస్యల వైపునకు మళ్ళించడంలో పూలే విజయం సాధించారన్నారు. పూలేను బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ఆదర్శమూర్తిగా గురువుగా పేర్కొని గౌరవించేవారన్నారు. నేటి యువత విద్యార్థులు పూలే జీవిత చరిత్రను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులతో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణ మోహన్ యాదవ్, సురేష్ యాదవ్, జి. శంకర్ గౌడ్, వేణు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సాంబశివుడు, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్-ఎస్. షర్ఫుద్దీన్ అలి, నాయకులు ఎం.జాన్ బాబు, ముద్రగడ శ్రీనివాసరావు, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 24 గంటలు కరెంట్ సప్లై లేక ఇబ్బందులు పడ్డ అంబాపురం ప్రజలు.



**బేతంచెర్ల నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలంలోని అంబాపురం గ్రామంలో గొల్లపేట వీధిలో గత 24 గంటల నుండి కరెంటు లేక పోవడం వల్ల కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు.విద్యుత్ అధికారులకు తెలిపినా, ఏమాత్రం కూడా ప్రజల సమస్యను పట్టించుకోక పోవడంసరైన పద్ధతి కాదనివారు తెలిపారు.బుధ,గురువారం అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవడంతో గ్రామము అంధకారంగా నెలకొంది. రాత్రంతా దోమలతో, మబ్బుతో ప్రజలు కాలం గడిపారు. మండల విద్యుత్ అధికారుల నిర్లక్ష వైఖరి విడ నాడాలని వారు కోరుతున్నారు.కొండ ప్రాంతమైన అంబాపురం గ్రామానికి ఇటువంటి పరిస్థితి ఇక ముందు రాకుండా అధికారులు నిర్లక్ష్యం విడనాడి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని పై అధికారులను, ప్రభుత్వాన్ని అంబాపురం ప్రజలు కోరుచున్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి



**జూపాడు బంగ్లా నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని సంత మార్కెట్ లో వైయస్సార్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే134 వర్ధంతి వేడుకలు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా పీ.లింగాపురం గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, రమణ, మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు కొనియాడారు.మాత్మ జ్యోతిరావు పూలేమహారాష్ట్ర పూణేలోని శూద్ర కులంలో 1827 ఏప్రిల్ 11న జన్మించి 13వయేట సావిత్రి బాయితో వివాహం జరిగినా, ఆమెకు చదువు చెప్పించి ఉపాధ్యాయ వృత్తిలోకి రాణించి, సమాజంలో జరుగుతున్నటువంటి సామాజిక అసమనతులను వ్యతిరేకించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వితంతు వివాహాల కోసం ఎంతో పోరాడి మహాత్మా అనే బిరుదు పొందిన మహనీయ వ్యక్తి అని1890 సంవత్సరం నవంబర్ 28వ తేదీన పరమపదించారని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కృషి ఫలితంగానే నేడు కులమత వర్గ భేదాలు లేకుండా విద్య అందరకు అందుబాటులోకి వచ్చిందన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే తొలి ఉపాధ్యక్షురాలుగా స్త్రీవిద్య కోసం ఎంతో కృషి చేసి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలల సింహాగర్జన సభను జయప్రదం చేయండి


### -ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 28, పల్లె వెలుగు న్యూస్** వచ్చేనెల డిసెంబర్ 1వ తేదీన హైదరాబాదు జింకనా గ్రౌండ్ లో జగబోతున్న మాలల సింహ గర్జన సభకు లక్షలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు దశిమి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఆళ్లగడ్డ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశిమి ప్రసాద్, సాత్రి రాజు, నెగల జానీ, ఎద్దుల దానియేలు, డాక్టర్ "వేస్లీ, జాజ్జరీ మరియాదాస్, కొగిలా ప్రసాద్, గాలిపోతుల వెంకటేశ్వర్లు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నంద్యాల జిల్లా నాయకులు బెల్లం రాజకుమార్, న్యాయవాది కడియం సాంబశివుడు లు మాట్లాడు తూ మాలమహానాడు గ్రూపుల వివాదాలు వదిలి డిసెంబర్ 1వ తేదీన జరుగు మాలల సింహ గర్జన సభకు ఆళ్లగడ్డనియోజకవర్గం నుండి వేలాదిగా కదలి రావాలని అన్నారు. నిద్ర పోతున్న మాలజాతిని మేల్కొలిపే బాధ్యత మాలమహానాడు నాయకులపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అల్లూరి బాబు, బందెల చెన్నయ్య, తలారీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులో తప్పు ఒప్పులు సరిచేసుకోండి

**కొత్తపల్లి: నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** ఆధార్కార్డులో ఏమైనా తప్పులు, ఒప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఎంపీడీఓ మేరి సూచించారు. గురువారం మండలంలోని శివపురం గ్రామసచివాలయంలో జరుగుతున్న ఆధార్ క్యాంపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏవరైనా ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు, సెల్నెంబర్ యాడ్చేయించుకోవడం, బయోమెట్రిక్ అథెంటికేషన్ చేసుకోవడం వంటివి ఉంటే చేయించుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఆపార్కోసం కూడా ఈ క్యాంపులను సద్వినియగం చేసుకోవచ్చునన్నారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



## ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిసెంబర్ 31 వ తేది నాటికి అపార్ కార్డుల జనరేషన్ 100 శాతం పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు,పల్లె వెలుగు న్యూస్** .ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రభుత్వ, ఎయిడెడ్ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్ లను ఆదేశించారు...

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపు పై ప్రభుత్వ, ఎయిడెడ్ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు త్రైమాసిక పరీక్షల్లో 37 శాతం మాత్రమే ఉత్తీర్ణత కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ పాస్ కావడం వల్ల వారి జీవితాలు మలుపు తిరిగే అవకాశం ఉంటుందన్నారు..అందువల్ల ప్రిన్సిపల్స్, లెక్చరర్లు మొక్కుబడిగా కాకుండా ప్రొఫెషనల్ గా తీసుకుని విద్యార్థులకు బోధన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. స్టడీ అవర్లు ఏర్పాటు చేసి, షెడ్యూల్ రూపొందించుకుని అన్ని సబ్జెక్టు లు బోధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఇప్పుడు ఉన్న తరంలో విద్యార్థులకు ఐక్యూ లెవెల్ చాలా ఎక్కువగా ఉందని, ఏదైనా సులభం గా అర్థం చేసుకునే సామర్థ్యం ఉందని, వారికి సరిగా అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్తే కచ్చితంగా పాస్ అవుతారని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ప్రిన్సిపల్స్ యాక్టివ్ గా ఉండాలన్నారు..రేపే లెక్చరర్లతో ఈ అంశంపై సమీక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని అమలు చేయాలన్నారు..పాస్ పర్సంటేజ్ తగ్గితే ప్రిన్సిపల్స్, లెక్చరర్లు బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..

ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందవరం లో 84 శాతం పాస్ ఉత్తీర్ణత సాధించినప్పుడు.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎమ్మిగనూరు, ఓర్వకల్లు, బి.క్యాంప్ కర్నూలు, మంత్రాలయం లలో తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించడం ఏంటని కలెక్టర్ సంబంధిత మండలాల ప్రిన్సిపల్ లను ప్రశ్నించారు..కళాశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు? ఏ సబ్జెక్టు లో ఎక్కువ మంది ఫెయిల్ అయ్యారు? అన్న విషయాల పై విశ్లేషణ చేశారా?? రానున్న అర్ధ వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత ఏ విధంగా పెంచాలనే అంశంపై ఏదైనా యాక్షన్ ప్లాన్ రూపొందించుకున్నారా? అని కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్ లను అడిగి తెలుసుకున్నారు.. డిసెంబర్ నెల 17 నుండి అర్ధ వార్షిక పరీక్షల ఫలితాల్లో పురోగతి కచ్చితంగా కనపడాలన్నారు... ఏ సబ్జెక్టు లో ఐతే ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారో సంబంధిత లెక్చరర్ ను వివరణ కోరతామని కలెక్టర్ పేర్కొన్నారు.. 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 50 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించాయన్నారు.. పత్తికొండ, కోసిగి, ఎమ్మిగనూరు ప్రభుత్వ



జూనియర్ కళాశాలలు 30 శాతం పాస్ ఉత్తీర్ణత సాధించాయని, రానున్న అర్ధ వార్షిక పరీక్షలలో వంద శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు..

ఇంటర్మీడియట్ విద్యార్థులకు అపార్ కార్డుల జనరేషన్ డిసెంబర్ 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ముందుగా యు డైస్ లో ఉన్న డేటా ఆధార్ లో ఉన్నటువంటి డేటా సరిగా ఉన్నవాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. యు డైస్ లో ఉన్న డేటా ఆధార్ లో ఉన్నటువంటి డేటా మిస్ మ్యాచ్ ఉండడం, ఆధార్ కార్డు డేట్ ఆఫ్ బర్త్, పేరు కరెక్షన్ లు ఉండడం లాంటి సమస్యలు ఉన్న వాటికి మీ సేవ కి పంపించి త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..

ఈ అంశంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, కర్నూలు లో 38 శాతం పురోగతి సాధించారన్నారు... కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళం, గూడూరు, కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా పురోగతి తక్కువగా ఉందని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్ లను ఆదేశించారు..

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరమేశ్వర రెడ్డి, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు..

## అంగన్వాడి కేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవానికి ఎంపీకి ఆహ్వానం పంపిణీ అధికారులు .

### ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

### -టిడిపి నాయకులు-:



**పాములపాడు నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** -నందికొట్కూరు నియోజకవర్గంలోని, పాములపాడు మండల కేంద్రంలోనీ, ఎస్సీ కాలనీలో 27వ తేదీన జరిగిన అంగన్వాడి కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి ని,ఆహ్వానించకపోవడం, శిలాఫలగంలో ఎంపీడీవో, కాంట్రాక్టర్ పేర్లు లేకపోవడం పాములపాడు మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఇది ఒక రకంగా అవమానకరంగా భావిస్తున్నామనీ మండల టిడిపి సీనియర్ నాయకులు కురువ. ఎల్లయ్య, జి.ఎం.రవి, ఎం.వీరారెడ్డి, కలబండి.బాలస్వామి, జి.వెంకటస్వామి, నాగరాజు, డి.వెంకటేశ్వర్లు, కే.శివ, తదితర నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పని చేయని వారికి, పార్టీ కండువా వేసుకొని వారికి, పార్టీలు మారేవారికి, అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి పార్టీకి సేవ చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా, పైరవీలు చేసే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకంలో మండల డెవలప్మెంట్ ఆఫీసర్- ఎంపీడీవో పేరు లేకపోవడం అవమానకరంగా ఉందన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాన్ని కట్టిన కాంట్రాక్టర్ పేరు కూడా లేకపోవడం అవమానంగా భావిస్తున్నామని అన్నారు.

## గండికోటను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి కేంద్రం నిధులు



**కడప చీఫ్ బ్యూరో నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** ఏపీలో గండికోటను పర్యాటక ప్రదేశంగా పూర్తి స్థాయిలోఅభివృద్ధి చేయడానికి కేంద్రం .రూ.78 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. వివరాలు వెల్లడించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాండ్ క్యానియన్ ఆఫ్ ఇండియా'గా గండిపేట అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పెమ్మసాని ఆయన వెల్లడించారు ఇది తనకు ఒక ప్రత్యేక ప్రాజెక్టుగా ఉంటుందన్న పెమ్మసాని అలాగే తమ పూర్వీకులు నివాసంఉన్న ప్రదేశంగా గండికోటకు పేరు ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు.. ఒక్కొక్క ప్రాజెక్టును చేపట్టి.దాన్ని పూర్తి చేయడమే తన పని విధానమన్న కేంద్ర మంత్రి పెమ్మసాని.

# వ్యవసాయాభివృద్ధి కోసమే సేంద్రియ ఎరువులు




### అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

### వినూత్న ఆగ్రోటెక్ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**సిరివెళ్ల న్యూస్:** అన్నదాతలు నష్టపోకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి లక్ష్యమని మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, డిజిఎం రాఖజేష్ బాబు లు తెలిపారు. నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.బి వారి ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎరువులు, సేంద్రియ వ్యవసాయంపైఅవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు రేయి, పగలు శ్రమించి అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టి పంటల దిగుబడులు రావాలని కోరుకుంటారన్నారు. కానీ రసాయన ఎరువుల ద్వారా అనుకున్న స్థాయిలో అధిక దిగుబడులు సాధించడం కష్టమన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమిలో భూసారం పెరిగి పంటలు అధిగ దిగుబడులు వస్తాయన్నారు. తద్వారా రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%oఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 30 వ తేదీ నుండి రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ -14 టేబుల్ టెన్నిస్ క్రీడలు :

### నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.



**నంద్యాల ప్రతినిధి నవంబర్ 28పల్లె వెలుగు న్యూస్** పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలో ఈ నెల నవంబరు 30 నుండి వచ్చే నెల డిసెంబర్ 01 వరకు స్థానిక డి.ఎస్.ఏ ఇండోర్ స్టేడియం, పద్మావతి నగర్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 14 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలు నిర్వహించబోతున్నట్లు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు నంద్యాల ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వాహక కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ 13 జిల్లాల నుండి దాదాపు 260 మంది క్రీడాకారులు కోచ్ లు మరియు మేనేజర్లు 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు టెక్నికల్ సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు చక్కటి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వచ్చిన క్రీడాకారులకు బాలికలకు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల నంద్యాల నందు, బాలురకు మైనారిటీ సంక్షేమ హాస్టల్ నంద్యాల నందు వసతి సౌకర్యము ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ భుజంగరావు, ఫిజికల్ డైరెక్టర్లు విశ్వనాథ్ ,భరత్ రెడ్డి,నాగరాజు,రాజేష్,సురేష్, క్రిష్ణయ్య ,ఓబులేసు, సోలమన్ ,మహబూబ్ బాషా, చంద్రావతమ్మ, కవిత, రాణెమ్మ, శివమ్మ,భారతి, తదితరులు పాల్గొన్నారు

## మహా వైభోగం ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.కార్తీక బహుళ త్రయోదశి మహా ప్రదోషం సందర్భంగా ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు క్షేత్రంలో కొలువైన నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా గణపతిపూజ,పుణ్యాహవాచనం,నవదేవతాధ్యానం పీఠపూజానంతరం,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకార్చనలు,అలంకార హారతి పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





# ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం

### విద్యార్థి దశనుంటే హెచ్ఐవి పై అవగాహనతో మెలగాలని..



**డోన్, పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :28** ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో ప్రిన్సిపల్ భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దశ నుండి విద్యార్థులు చెడు సవాసాలకు పోకుండా జాగ్రత్తగా ఉండాలని, హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల ఆదరణ చూపాలని, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను ఆదరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, క్విజ్, వ్యాసరచన పోటీలు, డ్రామా కార్యక్రమలు నిర్వహించడంతో పాటు అవగాహన ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ సమన్వయకర్త లక్ష్మయ్య, స్వరూప రాణి లలిత కుమారి లోకనాథ్, హ్యాండ్స్ సిబ్బంది మధు కుమార్, సరస్వతి, షాజహాన్, సోఫియా, విజయ, లక్ష్మి, శాంతి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన వైపిపీఎం ప్రిన్సిపాల్



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వై పి పి ఎం జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా వై. అజయ్ కుమార్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా ప్రిన్సిపాల్ వై అజయ్ కుమార్ కలిశారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్ కు భూమా అఖిలప్రియ అభినందనలు తెలుపుతూ వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలని ఉన్నత చదువులకు వెళ్లే లాగా చూసుకోవాలని ఆమె అన్నారు. కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు

## శ్రీ పకీరప్ప తాత ఆలయంలో విశేష అన్నదాన కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని పవిత్ర వకుళనది తీరంలో వెలసిన శ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య స్వామి వారి ఆలయంలో గురువారం కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన శ్రీ పకీరప్ప తాతయ్య విగ్రహానికి, శ్రీ భవాని శంకర స్వామి వారికి , శ్రీ పార్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను వేద పండితులు నిర్వహించారు. పురోహితులు క్రిష్టిపాటి వేదవ్యాస శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి విశేష పూజలు నిర్వహించారు.

అనంతరం వేదవ్యాస శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని (కార్తీక వనభోజనం) నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ విశేష అన్నదానం నిర్వహించిన వేదవ్యాస శర్మకు ఆలయ ధర్మకర్త ప్యాపిలి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

తమ ఆలయంలో కార్తీక మాసం నెలరోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించడం జరిగిందని ఇటీవల కడ సోమవారం రోజున కూడా భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని శ్రీధర్ తెలిపారు.

# పిల్లలకు గొడుగులు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 28 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల మధుమణి డాక్టర్స్ కాన్ఫరెన్స్ హాల్లో వరల్డ్ విజన్ ఇండియా నంద్యాల ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమం ద్వారా నంద్యాల రూరల్ 15 గ్రామంలో ఉన్న బాల బాలికలకు 2040 మంది లో భాగంగా 137మంది పిల్లలకు వరల్డ్ విజన్ ఇండియా వారి ద్వారా యానిమల్ ఈవెంట్స్ సెలబ్రేషన్ లో భాగంగా గొడుగులు అంబరెల్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అడిషనల్ డి అండ్ ఎం హెచ్ ఓ డాక్టర్ శారద భాయ్ మరియు టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ మదర్ సొసైటీ ఫౌండర్ రామారావు వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుపతి రావు గమరియు వరల్డ్ జెస్సి రవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొనినారు.

